క్లుప్తంగా

నేడు రైతులకు అవగాహన కార్యక్రమం

పాలకుర్తి: మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం మండల పరిధిలోని గ్రామాల రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయాధికారి బండి ప్రమోద్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో సేంద్రియ వ్యవసాయం–ప్రాధాన్యం, కొత్తరకం పంటల విత్తనాల పరిచయం, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు పెంచడం, రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలిచ్చే సబ్సిడీలు, సహాయక చర్యలు తదితర అంశాలపై హైదరాబాద్ నుంచి శాస్త్రవేత్తలు టెలీ, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పిస్తారన్నారు.

శరవేగంగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు



పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ సతీశ్‌కుమార్

రామగుండం: కార్పొరేషన్ 20వ డివిజన్ పరిధిలోని స్థానిక రైల్వేస్టేషన్ ఎదుట చిరు వ్యాపారుల నిమిత్తం నిర్మితమవుతున్న షాపింగ్ కాంప్లెక్స్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సోమవారం కాంప్లెక్స్ కాంక్రీట్ స్లాబ్ పనులను స్థానిక కార్పొరేటర్ కన్నూరి సతీశ్ కుమార్ పరిశీలించారు. స్థానిక ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ఠాకూర్ ప్రత్యేక చొరవతోనే పనుల్లో వేగం పెరిగిందన్నారు.

ధ్యానంతో మానసిక ప్రశాంతత



ధ్యాన సాధకులతో శిక్షకురాలు మణి

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలో సోమవారం ధ్యాన ప్రాధాన్యంపై శిక్షకురాలు మణి వివరించారు. ఆరోగ్యం, ఆయుష్షు, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత ధ్యాన సాధనతోనే పొందొచ్చని మణి అన్నారు. ప్రతీరోజు కొంత సమయాన్ని ధ్యానానికి వెచ్చిస్తే దినమంతా శరీరం ఉత్సాహంగా, ఆరోగ్యంగా ఉంటుందన్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడండి



రెవెన్యూ అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న సతీశ్

సుల్తానాబాద్: ప్రభుత్వ భూమిని కబ్జా కాకుండా రెవెన్యూ అధికారులు కాపాడాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వేణును ధర్మసమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి ఆవునూరి సతీశ్ కలిసి వినతిపత్రం అందజేశారు. శ్రీరాములపల్లి సర్వే నంబర్ 288లో 0–20 గుంటల భూమిని తొగర్రాయి గ్రామానికి చెందిన వ్యక్తి ఆక్రమించి సాగు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అడ్డుకోవాలని కోరారు.

సర్దార్ రవీందర్‌సింగ్‌ను గెలిపించాలి

మంథని: సర్దార్ రవీందర్‌సింగ్‌ను ఎమ్మెల్సీగా భారీ మెజార్టీతో గెలిపించాలని శాతావాహన జేఏసీ వ్యవస్థాపక చైర్మన్ చెన్నమల్ల చైతన్య అన్నారు. సోమవారం మంథని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శనిగరం అరుణ్‌కుమార్, బొడకుంట రమేశ్, నైతం మహేశ్, సుధీర్, శివ పవన్, ఉమర్, అనూప్‌రెడ్డి తదితరులున్నారు.

హరికృష్ణకు బీసీ సంఘాల మద్దతు



ప్రసన్న హరికృష్ణతో రాజ్‌కుమార్, నాయకులు

సుల్తానాబాద్: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రసన్న హరికృష్ణకు బీసీ సంఘాల మద్దతు ప్రకటిస్తున్నట్లు బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాజ్‌కుమార్ తెలిపారు. సోమవారం కరీంనగర్‌లోని ఆయన గృహంలో కలిసి మద్దతు ప్రకటించారు. పలు సంఘాల నాయకులు పురమల్ల శ్రీనివాస్, పడాల అజయ్, జానీ, ఆది మల్లేశం, రాజేశ్ పాల్గొన్నారు.

శుభకార్యానికి హాజరైన ఎమ్మెల్యే



రామగుండం: జిల్లాపరిషత్ హైస్కూల్‌లో పదోతరగతి చదివిన సమయంలో ఉన్న హెచ్‌ఎం కృష్ణమూర్తి మనుమరాలు డాక్టర్ నివేదిత రిసెప్షన్ హైదరాబాద్‌లోని పీవీ కన్వెన్షన్‌లో జరగగా.. ఆదివారం రాత్రి ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ఠాకూర్ హాజరయ్యారు. రామగుండంకు చెందిన మరో పూర్వ విద్యార్థి, సినీ, మిమిక్రీ ఆర్టిస్టు శివారెడ్డి హాజరై ఆశీర్వదించారు.

ఆలయాల్లో కార్తీక పూజలు

కార్తీక మాసం సోమవారం పురస్కరించుకొని ఆలయాల్లో భక్తులు పూజలు చేశారు. సామూహిక సత్యనారాయణ వ్రతాన్ని దంపతులు వైభవంగా నిర్వహించారు. దీపోత్సవం, దీపారాధన చేశారు. సామూహిక వనభోజనాలు చేశారు. – సాక్షి నెట్‌వర్క్



సుల్తానాబాద్: పూసాలలో సత్యనారాయణ వ్రతం



కాల్వశ్రీరాంపూర్ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు



జ్యోతినగర్: మల్యాపూర్‌లో దీపారాధన

పెర్సిమాన్ పండు.. పోషకాలు మెండు



జ్యోతినగర్: అచ్చం టమాటాలా ఉంది కదూ. అలా అనుకుంటే పొరబడినట్లే. రూపులో టమాటా పండులా ఉంది కాని.. ఇది పెర్సిమాన్ పండు. పోషకాలు మెండుగా ఉంటాయి. ఎన్టీపీసీ రామగుండం ఎఫ్‌సీఐ క్రాస్ రోడ్‌లోని మీసేవ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సందీప్ ఈ పెర్సిమాన్ పండును కేదార్‌నాథ్ యాత్రకు వెళ్లినప్పుడు తీసుకొచ్చాడు. ఈ పండును అందరు ఆసక్తి తిలకించారు. పెర్సిమాన్ పండును చైనీయులు పండిస్తారు. మన ఇండియాలో కూడా చలి ప్రదేశాల్లో పండిస్తున్నారు. పెర్సిమాన్ పండును తొక్కతోని కూడా తినొచ్చు. ఈ పండు సెప్టెంబర్ నుంచి డిసెంబర్ వరకు లభిస్తాయి.

హరిద్వార్ నుంచి తీసుకొచ్చా

వారం రోజుల క్రితం కేదార్‌నాథ్ యాత్రకు వెళ్లి వస్తుండగా హరిద్వార్‌లో ఈ పండు కనిపించింది. చూడటానికి టమాటాలా ఉంది. చాలామంది ఈ పండు తింటే మంచి ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. కిలో రూ.70. పది కిలోల డబ్బా తీసుకచ్చిన. పండు రుచి చాలా బాగుంది. ఈ ప్రాంతంలో లభిస్తే బాగుండు.

– సందీప్, కంప్యూటర్ ఆపరేటర్, మీసేవ కేంద్రం, ఎన్టీపీసీ

ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి సహకారం



రామగుండం: సౌండ్ సిస్టం, ప్రింటర్ అందజేస్తున్న దామోదర్

రామగుండం: పట్టణంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి సోమవారం బెస్ట్ రన్నర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో సహకారమందించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర పోలీస్ హౌసింగ్ బోర్డు మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ చేతుల మీదుగా పాఠశాలకు సౌండ్ సిస్టంతోపాటు ప్రింటర్‌ను అందజేశారు. 6 నుంచి 10వతరగతి గదులకు గ్రిల్స్ ఏర్పాటు చేయనున్నామని, మొత్తంగా దాదాపు రూ.2లక్షల వరకు పాఠశాల అభివృద్ధికి వెచ్చిస్తున్నట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఇటీవల జరిగిన ప్రమాదంలో కాలు కోల్పోయిన గోదావరిఖని ప్రాంతానికి చెందిన రంజిత్ అనే వ్యక్తికి అసోషియేషన్ ద్వారా సమకూర్చిన రూ.40వేలను కోలేటి దామోదర్ చేతుల మీదుగా అందజేశారు. కోలేటి సతీశ్, శంకర్, సదానందం, నాగరాజు, పాఠశాల హెచ్‌ఎం శారద తదితరులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్: ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతుల కోసం బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ కృషి చేస్తుందని పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్లో బెస్ట్ రన్నర్ ఆర్గనైజర్ రెండు కంప్యూటర్లు, ఒక జిరాక్స్ మిషన్, ప్రింటర్, 130 మంది విద్యార్థులకు బ్యాగులు, 130 స్టీల్ ప్లేట్లు, గ్లాసులు, ఆరు కార్పెట్లు, లైబ్రరీ పుస్తకాలు, రెండు అల్మరాలు, సైన్స్ విద్య కోసం ఒక సూక్ష్మదర్శిని అందజేశారు. వస్తువులు అందజేసిన సతీశ్‌తోపాటు బెస్ట్ రన్నర్ ఆర్గనైజేషన్‌కు దామోదర్ అభినందనలు తెలిపారు. మాజీ ఎంపీపీ ఐల రమేశ్, అల్లంకి లింగమూర్తి, శారద, కొమురవెల్లి భాస్కర్ బాదం వాణి తదితరులు పాల్గొన్నారు.

ఎంఈవో కార్యాలయానికి కుర్చీలు వితరణ



కుర్చీలు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

పాలకుర్తి: మండల విద్యాధికారి కార్యాలయానికి సోమవారం బసంత్‌నగర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు కుర్చీలు వితరణ చేశారు. బసంత్‌నగర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1984 నుంచి 1994 వరకు పదోతరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఇటీవల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. మండల విద్యాధికారి విమల అభ్యర్థన మేరకు పాఠశాల పూర్వ విద్యార్థులైన తాటిపాముల రమేశ్, కుందారపు శంకర్, వీరబ్రహ్మయ్య ఎంఈవో కార్యాలయానికి 30 కుర్చీలను అందజేశారు.

బ్లాంకెట్లు పంపిణీ



రగ్గులు అందజేస్తున్న నసీమ

కోల్‌సిటీ: గోదావరిఖనిలో భరోసా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిరాశ్రయులైన పేదలకు సోమవారం చెద్దర్లు, రగ్గులను పంపిణీ చేశారు. స్థానిక బస్టాండ్ వద్ద చలితో వణుకుతున్న వృద్ధులు, పిల్లల ఇబ్బందులను గుర్తించిన భరోసా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు నసీమ స్పందించారు. స్వయంగా వారి దగ్గరికి వెళ్లి రగ్గులను పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. మధుబాబు, రమేశ్, రబ్బాని తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన నాలాను ఆక్రమించిన రెస్టారెంట్



స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

కోల్‌సిటీ: రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రధాన నాలాను అక్రమంగా కుదించి దానిపైనే భవన నిర్మాణాన్ని చేపట్టిన ఓ ప్రధాన రెస్టారెంట్‌పై చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, నగరపాలక సంస్థ ఎఫ్‌ఏసీ కమిషనర్ అరుణశ్రీకి వినతిపత్రం సమర్పించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య మాట్లాడుతూ.. 30 నుంచి 40 ఫీట్ల వెడల్పుతో ఉండే ఈ ప్రధాన నాలాపై రెస్టారెంట్ నిర్మించడానికి నాలాను సుమారు 10 ఫీట్ల వరకు కుదించారని ఆరోపించారు. సాదుల శివకుమార్, ఆసాల నవీన్, రాణవేణి సుధీర్‌కుమార్ పాల్గొన్నారు.

బాధితుడి వద్దకు ఏసీపీ

గోదావరిఖని: యైటింక్లయిన్‌కాలనీకి చెందిన పెద్ద లక్ష్మయ్య ఇద్దరు కొడుకులు తనని పట్టించుకోవడం లేదని, తన కాలు బాగా లేనందున ఆఫీస్ లోపలికి రాని పరిస్థితి ఉందని తెలిపాడు. విషయం తెలుసుకున్న గోదావరిఖని ఏసీపీ మడత రమేశ్ సమస్యను విని ఫిర్యాదు స్వీకరించారు. అతడి కొడుకులతో ఫోన్‌లో మాట్లాడారు. ప్రస్తుత వైద్య ఖర్చుల కోసం రూ.వెయ్యి అందజేశారు. ఏసీపీకి వారు కృతజ్ఞతలు తెలిపారు.

అబుల్ కలాం ఆజాద్‌కు నివాళి



గోదావరిఖనిటౌన్: కేక్ కట్ చేస్తున్న విద్యార్థులు

గోదావరిఖనిటౌన్: మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా సోమవారం స్థానిక గాంధీనగర్‌లోని గాంధీపార్క్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. ముందుగా కేక్ కట్ చేసి విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు. షేక్ హాజీ అలీ, జాకీర్ అలీ, మొబీన్, నజీమొద్దీన్, మునావర్ తదితరులు పాల్గొన్నారు.

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ గౌతమినగర్‌లోని తెలంగాణ మైనారిటీస్ గురుకుల బాలుర కళాశాలలో సోమవారం జాతీయ విద్య దినోత్సవం, మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి పురస్కరించుకొని ప్రిన్సిపాల్ మీర్జా సిరాజ్‌బేగ్ అబుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్పొరేటర్ జెట్టి జ్యోతి, కార్పొరేటర్లు సన ఫక్రుద్దీన్, అమరిన్ ఫాతిమా సలీం తదితరులు పాల్గొన్నారు.

స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పించాలి

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టులో స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని సీపీఎం మూడో మహాసభల ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి రామాచారి, కోశాధికారి భిక్షపతి డిమాండ్ చేశారు. సీపీఎం మూడో మహాసభలను జయప్రదం చేయాలని ఎన్టీపీసీ రామగుండం మేడిపల్లి సెంటర్ నుంచి అన్నపూర్ణకాలనీ మీదుగా సోమవారం బైక్ ర్యాలీ చేపట్టారు. పారిశ్రామిక ప్రాంతంలో ఈనెల 23, 24ల్లో జిల్లా మూడో మహాసభలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నామని, కార్మికవర్గం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గీట్ల లక్ష్మారెడ్డి, రాఘవరెడ్డి, యాకుబ్, మల్లేశ్, కాదాసి మల్లేశ్, రాజ్‌కుమార్, సాంబయ్య, శివ, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

కూలీ రేట్లు పెంచాలి

గోదావరిఖని: మార్కెట్ హోల్‌సేల్ వ్యాపారులు మొండి వైఖరిని విడనాడి కూరగాయల మార్కెట్ కూలీ రేట్లు పెంచాలని ఏఐటీయూసీ నాయకుడు మడ్డి ఎల్లాగౌడ్ అన్నారు. సోమవారం యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గోదావరిఖని కూరగాయల మార్కెట్‌లో పని చేస్తున్న హమాలీలకు కూలీ రేట్లు పెంచకుంటే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మార్కెట్‌ను నిర్బంధిస్తామని హెచ్చరించారు. ఎంఏగౌస్, మద్దెల దినేశ్, కండె లక్ష్మయ్య, రాంచందర్, సతీశ్, జానీమియా తదితరులు పాల్గొన్నారు.

రెండో డివిజన్‌లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్

జ్యోతినగర్: కలెక్టర్ కోయ శ్రీహర్ష, అడిషనల్ కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్(ఎఫ్‌ఏసీ) అరుణశ్రీ ఆదేశాల మేరకు శానిటరీ ఇన్స్‌పెక్టర్ సునీల్ రాథోడ్, సూపర్‌వైజర్ వంగర సంపత్ రామగుండం కార్పొరేషన్ రెండో డివిజన్‌లో స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. రెండో డివిజన్ ఇందిరమ్మకాలనీ, న్యూపీకే రామయ్యకాలనీకి వెళ్లే ప్రధాన దారికిరువైపులున్న ముళ్ల పొదలు, కాలువల్లో పేరుకుపోయిన చెత్త తదితర వ్యర్థాలను తొలగించారు.

పాదయాత్రకు తరలిన మాలలు

కాల్వశ్రీరాంపూర్: మాల మహానాడు రాష్ట్ర శాఖ అధ్యక్షుడు పిల్లి సుధాకర్ చేపట్టిన మహా పాదయాత్రకు సంఘీభావంగా కాల్వశ్రీరాంపూర్ నుంచి సోమవారం మాలలు పెద్దపల్లికి తరలివెళ్లారు.

షీటీం అవగాహన సదస్సు

గోదావరిఖనిటౌన్: రామగుండం సీపీ ఎం.శ్రీనివాస్ ఆదేశాల మేరకు సోమవారం స్థానిక అడ్డగుంటపల్లిలోని శ్రీరామ విద్యానికేతన్ పాఠశాలలో విద్యార్థులకు షీటీం అవగాహన సదస్సు నిర్వహించారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

జూలపల్లి: రైతులు తాము పండించిన ధాన్యానికి మద్దతు ధర పొందేందుకు కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని జూలపల్లి పీఏసీఎస్ డైరెక్టర్ గొట్టెముక్కుల రవీందర్‌రెడ్డి అన్నారు. పెద్దాపూర్ లక్ష్మీనర్సింహస్వామి ఆలయ గుట్ట వద్ద పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డైరెక్టర్లతో కలిసి ప్రారంభించారు.

ధర్మారం: రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని మద్దతు ధరలు పొందాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడ్య రూప్లానాయక్ కోరారు. గోపాల్‌రావుపేట గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కేంద్రాన్ని ప్రారంభించారు.

ప్రభుత్వ గ్యారంటీలు బుట్టదాఖలు

రామగుండం: కాంగ్రెస్ ప్రభుత్వ గ్యారంటీలు బుట్టదాఖలయ్యాయని, ఈనెల 29న ఎన్టీపీసీ ఏర్పాటు చేసే పబ్లిక్ హియరింగ్‌కు అధిక సంఖ్యలో నిర్వాసిత గ్రామాల ప్రజలు హాజరు కావాలని బీఆర్‌ఎస్ కాంట్రాక్టు కార్మిక సంఘం ప్రతినిధి కౌశిక హరి అన్నారు.

సుల్తాన్‌పూర్‌లో పశు వైద్యశిబిరం

ఎలిగేడు: సుల్తాన్‌పూర్ గ్రామంలో సోమవారం కరీంనగర్ పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు వైద్యశిబిరం నిర్వహించారు. 302 పశువులకు గాలికుంటు నివారణ టీకా, 3 కృత్రిమ గర్భాధారణ, 15 గర్భకోశ వ్యాధి చికిత్సలు, 42 పశువులకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఎంపీడీవో భాస్కర్‌రావు, మండల పశు వైద్యాధికారిణి ఝాన్సీ, అసిస్టెంట్ శంకర్, గోపాలమిత్ర సూపర్‌వైజర్ జానీ, గోపాలమిత్ర పెద్ది సమ్మయ్య పాల్గొన్నారు.

ఓదెల: రైతులు పాడి పెంపకంపై దృష్టి సారించాలని పశు వైద్యాధికారి మల్లేశం సూచించారు. పిట్టలఎల్లయ్యపల్లె గ్రామంలో ఉచిత పశు వైద్యశిబిరం నిర్వహించారు.

డ్రైనేజీ పనులు పూర్తి చేయాలి

రామగిరి: బేగంపేట కుమ్మరివాడలో నిర్మిస్తున్న డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పీఆర్ ఏఈ వరలక్ష్మి అన్నారు. సోమవారం జరుగుతున్న పనులను పరిశీలించారు.



యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి ప్రభవిత ప్రాంతాలైనా యైటింక్లయిన్‌కాలనీ, హనుమాన్‌నగర్, సంతోష్‌నగర్ ఏరియాలకు ఆర్జీ–2 ఏరియా సింగరేణి వారు అందిస్తున్న గోదావరి నది తాగునీరు మూడు, నాలుగు నెలల నుంచి వృథాగా పోతోంది. స్థానిక తెలంగాణ చౌరస్తా సమీపంలో నిర్మించిన నీటి ట్యాంక్ నుంచి వస్తున్న తాగునీటి మెయిన్ లైన్ పైపు నీటి ట్యాంక్ సమీపంలోని అల్లూరు రోడ్ మోరి వద్ద లీకేజీ కావడంతో తాగునీరు మురుగు కాలువలో వృథాగా పోతోంది. నిత్యావసరాలకు సరిపడా నీరు రావడం లేదని వాపోతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

సింగరేణి వార్తలు

రిటైర్డ్ ఉద్యోగులకు ఉచిత వైద్యశిబిరం



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్

కోల్‌సిటీ: గోదావరిఖని కృష్ణానగర్‌లో కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు ఉచిత గుండె వైద్యశిబిరాన్ని సోమవారం నిర్వహించారు. 150 మందికి బీపీ, షుగర్, ఈసీజీ, 2డి ఎకో తదితర సూపర్ స్పెషాలిటీ వైద్య పరీక్షలను ఆసుపత్రి డాక్టర్ దీక్షిత్ చేశారు. మెడికవర్ సెంటర్ ప్రధాన ప్రతినిధి గుర్రం కిరణ్ మాట్లాడుతూ.. రిటైర్డ్ కార్మికులతోపాటు స్థానిక ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతోనే ఈ శిబిరాన్ని నిర్వహించామన్నారు. కర్ణాకర్, బొంగోని హరీశ్, యూనస్ తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ కార్యాలయం కూల్చివేత

గోదావరిఖని: స్థానిక ప్రధాన చౌరస్తా సమీపంలోని ఐఎన్‌టీయూసీ కార్యాలయాన్ని సింగరేణి యాజమాన్యం సోమవారం కూల్చివేసింది. జేసీబీతో కార్యాలయం వద్దకు చేరుకున్న సెక్యూరిటీ సిబ్బంది యూనియన్ కార్యాలయం గోడలు, పైకప్పు కూల్చివేశారు. రోడ్డు విస్తరణలో భాగంగా ఇప్పటికే సింగరేణి సంస్థకు చెందిన పలు క్వార్టర్లను కూల్చివేస్తున్న యాజమాన్యం సంస్థకు చెందిన క్వార్టర్‌లో ఉన్న ఐఎన్‌టీయూసీ కార్యాలయాన్ని నేలమట్టం చేశారు.

షుగర్‌పై అవగాహన

గోదావరిఖని: షుగర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని సోమవారం ఓసీపీ–1 ప్రాజెక్టు సైటాఫీస్ వద్ద నిర్వహించారు. అంతర్జాతీయ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆరోగ్య అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

ఆర్జీ–1 ఎస్‌ఓటూ జీఎంగా గోపాల్‌సింగ్

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–1 ఏరియా ఎస్‌ఓటూ జీఎంగా గోపాల్‌సింగ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పలు విభాగాల అధికారులు ఎస్‌ఓటూ జీఎంను కలిసి అభినందనలు తెలిపారు.

నివాళి అర్పించిన ఆర్జీ–1 జీఎం

గోదావరిఖని: ఆదివారం స్థానిక బస్టాండ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన జీడీకే–5 ఓసీపీ ఆపరేటర్ సుద్దాల రాంచందర్ పార్థివ దేహాన్ని ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్ సందర్శించి నివాళి అర్పించారు. సోమవారం సింగరేణి ఏరియా ఆసుపత్రికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. జీఎం వెంట పర్సనల్ మేనేజర్ కిరణ్‌బాబు, అడిషనల్ సీఎంవో డాక్టర్ కిరణ్‌రాజ్, ప్రాజెక్టు అధికారి చంద్రశేఖర్, నాయకులు కవ్వంపల్లి స్వామి, యాదగిరి సత్తయ్య తదితరులున్నారు.

కాలువలో చెత్త తొలగింపు

సాక్షి స్పందన



జ్యోతినగర్: రామగుండం కార్పొరేషన్ మేడిపల్లి సెంటర్‌లోని ప్రధాన కాలువలో చెత్త పేరుకుపోయిందని ఈనెల 10న సాక్షిలో కథనం ప్రచురితమైంది. రామగుండం కార్పొరేషన్ శానిటేషన్ విభాగం అధికారులు స్పందించి కాలువలో ఉన్న చెత్తను సోమవారం తొలగించారు.

గట్టయ్య కుటుంబాన్ని ఆదుకుంటాం

మంథని: పుట్టపాక సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన లక్కేపల్లి గ్రామానికి చెందిన పొయిల గట్టయ్య కుటుంబానికి మంత్రి శ్రీధర్‌బాబు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసినట్లు స్థానిక కాంగ్రెస్ నాయకులు తెలిపారు. మంత్రి ఆదేశాల మేరకు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ప్రభుత్వపరంగా ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని మండలాధ్యక్షుడు అయిలి ప్రసాద్ తెలిపారు.

కాల్వశ్రీరాంపూర్: మండల కేంద్రానికి చెందిన లస్మయ్య(69) అనారోగ్యంతో సోమవారం మృతిచెందాడు. మృతుడి పెద్ద కుమారుడు శివరామకృష్ణ కాంగ్రెస్ పార్టీ యూత్ మండల శాఖ అధ్యక్షుడు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు లస్మయ్య మృతికి సంతాపం వ్యక్తం చేసి నివాళి అర్పించారు.

పకడ్బందీగా కుటుంబ సమగ్ర, కుల గణన సర్వే

ఎలిగేడు: కుటుంబ సమగ్ర, కుల గణన సర్వేను ఎన్యూమరేటర్లు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా మత్స్య శాఖ, మండల ప్రత్యేకాధికారి రమేశ్‌కుమార్ రాయుడు సూచించారు. ఎలిగేడు, లాలపల్లి, నారాయణపలి, నర్సాపూర్‌లో సోమవారం చేపట్టిన సర్వేను ఆయన తనిఖీ చేసి ఎన్యుమరేటర్లకు పలు సూచనలు చేశారు. ఎంపీడీవో భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లిరూరల్: మండలంలో ఇంటింటి సర్వే సాఫీగా సాగుతోంది. 30 పంచాయతీల్లో 21,040 ఇళ్లుండగా.. 4,682 ఇళ్లలో ఇంటింటి సమగ్ర సర్వే పూర్తయిందని ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో ఫయాజ్ తెలిపారు.

రామగుండం: సర్వేను ఎంపీడీవో ఎంఏ అలీం పర్యవేక్షించారు. సర్వే ప్రక్రియను వేగవంతం చేసేందుకు చర్యలు చేపట్టారు.

కాల్వశ్రీరాంపూర్: సర్వే సమాచారం పక్కాగా నమోదు చేయాలని తహసీల్దార్ ఎండీ వకీల్ ఎన్యుమరేటర్లకు సూచించారు. ఎంపీవో గోవర్ధన్, ఆర్‌ఐలు పాల్గొన్నారు.

కమాన్‌పూర్: తొమ్మిది పంచాయతీల్లో సర్వే కొనసాగుతోంది. సోమవారం 1,013 కుటుంబాలను సర్వే చేసినట్లు ఎంపీడీవో లలిత తెలిపారు.

ఓదెల: మండలంలో 200 ఎన్యుమరేటర్లు ఇంటింటా వివరాలు సేకరించారు. కొలనూర్‌లో మండల ప్రత్యేకాధికారి సంధ్యారాణి సర్వే పర్యవేక్షించారు.

జూలపల్లి: మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో సర్వే నిర్వహించారు. జూలపల్లిలో తహసీల్దారు స్వర్ణ, ఎంపీడీవో పద్మజ సర్వేను పరిశీలించి సూచనలు చేశారు.

రామగిరి: మండలంలో సోమవారం ఎన్యూమరేటర్లు సర్వే నిర్వహించారు. ఎంపీడీవో బద్రి శైలజ రాణి, ఎంపీవో దేవరకొండ ఉమేశ్ తదితరులు పాల్గొన్నారు.